క్లుప్తంగా

ఎన్ఎస్‌యూఐలో పలువురి చేరిక



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీకి చెందిన పలువురు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు బుధవారం ఎన్ఎస్‌యూఐలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షుడు వేణురాజ్ పార్టీ కండువాలు కప్పి ఎన్ఎస్‌యూఐలోకి ఆహ్వానించారు. నాయకులు అష్రాఫ్, మహేష్, సైమన్‌పాల్, అనిల్ కుమార్, శివ, విజయ్, క్రాంతి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం



ధర్పల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి అన్నారు. మండలంలోని మద్దుల్ తండా, వాడీ, హొన్నాజీపేట్, కొటాల్ పల్లి గ్రామంలో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందన్, నాయకులు ఆర్మూర్ బాలరాజ్, బాల నర్సయ్య, రాజేందర్, శ్రీధర్ గౌడ్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



జక్రాన్‌పల్లి: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈవో శ్రీనివాస్ సూచించారు. జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌కు బుధవారం ఇందల్వాయి టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో 20 డెస్కు బెంచీలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం డెస్కు బెంచీలను అందించడం హర్షనీయమన్నారు. ఉపసర్పంచ్ జక్కం బాల్‌కిషన్, ఎంపీటీసీలు గంగారెడ్డి, తలారి మరియా సతీష్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయం హుండీ లెక్కింపు



నిజామాబాద్ సిటీ: నగర శివారు మాధవనగర్ సాయిబాబా ఆలయంలో బుధవారం హుండీ డబ్బులను లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎస్ సుప్రియ, ఆలయ కార్యనిర్వాహణ అధికారి రవీందర్‌ల సమక్షంలో హుండీలను తెరిచారు. రెండు నెలలా 6రోజుల హుండీ ఆదాయం రూ. 2,32,458లు వచ్చినట్లు సహయ కమిషనర్ సుప్రియ తెలిపారు. ఆలయ సిబ్బంది సంతోష్, గంగాధర్, ప్రధాన అర్చకుడు మాణిక్యం శర్మ పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ



సిరికొండ: మండలంలోని జంగిలోడితండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు వైస్ ఎంపీపీ తోట రాజన్న బుధవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ బుక్య లతగంగాధర్, వీడీసీ చైర్మన్ రెడ్డి నాయక్, వార్డు సభ్యులు రవి, భూమేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి నూతన తహసీల్దార్ కలీంను బుధవారం ఉపసర్పంచ్ జక్కం బాల్‌కిషన్, అర్గుల్ సొసైటీ చైర్మన్లు సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వాగతాలు.. వినతుల వెల్లువ

- నగర పర్యటనలో మంత్రి కేటీఆర్‌కు..
- తమను రెగ్యులర్ చేయాలంటూ డిగ్రీ అధ్యాపకుల వినతి



మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపకులు



కేటీఆర్ సభకు బైక్ ర్యాలీతో వస్తున్న సారంగపూర్ బీఆర్ఎస్ నాయకులు



కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న టీఎన్‌జీవో నేతలు

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం కొంతమంది లెక్చరర్స్‌ను మాత్రమే రెగ్యులరైజ్ చేసిందని, తమను కూడా రెగ్యులరైజ్ చేయాలని డిగ్రీ కళాశాల అధ్యాపకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం నగరానికి వచ్చిన మంత్రి కేటీఆర్‌కు వారు సమస్యను విన్నవించారు. మంత్రి మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనం ప్రారంభించిన అనంతరం బస్సులో బయటకు వచ్చారు. ఈసమయంలో వారు మంత్రికి వినతిపత్రం అందజేశారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళతానని ఆయన వారికి తెలిపారు. మంత్రి వాహనం నిలిచిపోవడంతో సెల్ఫీ తీసుకోవడానికి బీఆర్ఎస్ శ్రేణులు తరలి వచ్చారు. పోలీసులు వారిని సముదాయించి, బస్సును పంపించివేశారు.

సుభాష్‌నగర్: రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు టీఎన్‌జీవో నాయకులు బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఘన స్వాగతం పలికారు. జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, టీఎన్‌జీవో జిల్లాకార్యదర్శి నేతికుంట శేఖర్, మాజీ కార్యదర్శి అమృత్‌కుమార్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, కేంద్ర బాధ్యులు పాల్గొన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా వివిధ మండలాల నుంచి బీఆర్ఎస్ నా యకులు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ, నగరానికి చేరుకున్నారు.

నాయకుల ముందస్తు అరెస్టు



ధర్పల్లి పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు



మోపాల్ మండలంలో..

డిచ్‌పల్లి:సిరికొండ:ధర్పల్లి:నిజామాబాద్‌అర్బన్:మోపాల్/సుభాష్‌నగర్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి, ప్రజా సంఘాల ప్రతినిధులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం రాష్ట్ర ఐటి, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా పోలీసులు వారిని ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం వరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో ఉంచి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్‌గౌడ్ మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, నాయకులు రోషన్‌తోపాటు పలువురిని గృహనిర్బంధం చేశారు. ముందస్తు అరెస్టులను రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో నయా నిజాం పాలన సాగుతోందని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతిఒక్కరికి ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ నాయకులను ఊర్లల్లోకి రానివ్వబోరని హెచ్చరించారు.



నగరంలో మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

రైలు ఆలస్యం.. వాహనదారుల ఇబ్బందులు

డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని రైల్వే గేటును బుధవారం రైలు రాకముందు 40నిమిషాలు ముందుగా వేయడంతో వాహనదారులు నిరసన వ్యక్తం చేశారు. డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ మీదుగా వెళుతున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు డిచ్‌పల్లిలో బుధవారం మధ్యాహ్నం కొద్దిసేపు ఆగింది. దీంతో రైల్వే సిబ్బంది సమీపంలోని రైల్వే గేటును 40 నిమిషాల ముందుగా వేశారు. ఈక్రమంలో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోవడంతో విసిగిచెందిన కొందరు వాహనదారులు పట్టాలపైకి వచ్చి, కూర్చున్నారు. అంతలోనే ట్రైన్ స్పీడ్‌గా రావడంతో వారంతా పక్కకు వెళ్లారు. గమనించిన లోకో పైలెట్ బ్రేక్ వేయడంతో రైలు కొన్ని నిముషాలు ఆగింది. రైళ్ల రాకపోకల సందర్భంగా ఇక్కడి రైల్వే గేటు ఒక్కోసారి 30 నుంచి 40 నిముషాలు మూసివేస్తున్నారు. వాహనదారులు ఇబందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి ఏర్పాటు చేయలని పలువురు కోరుతున్నారు.



గేటు పక్కన నిలబడిన వాహనదారులు

ఖిల్లా రామాలయంలో హర్ ఘర్ తిరంగా



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం వద్ద జాతీయ జెండాలతో పోస్టల్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా హర్ ఘర్ తిరంగా ఉత్సవాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పొద్దుటూరి మహేందర్‌రెడ్డి, పోస్టల్ విభాగం అసిస్టెంట్ సూపరింటెండెంట్ (ఏఎస్‌పీ) యాపార సురేఖ, సిబ్బంది జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని పోస్టాఫీసుల్లో రూ.25కే జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు తెలిపారు. అలాగే ఆన్‌లైన్ లో వెబ్‌సైట్ టీటీటీ. ఇండియాపోస్టు.జీవోవీ.ఇన్ ద్వారా జాతీయ జెండా కోసం ఆర్డర్ చేసుకోవచ్చని తెలిపారు. పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లేక ఇబ్బందులు

సిరికొండ: మండలంలోని మెట్టుమర్రి తండా పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధ్నాహ్నం పన్నెండు గంటల నుంచి రాత్రి వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరిగింది. అధికారులను అడిగిన సరైన సమాధానం ఇవ్వడం లేదని సర్పంచ్ మంజుల బాల్‌సింగ్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో కరెంట్ ఉందని తండాకు మాత్రం రోజంతా కరెంట్ లేకపోవడంతో చాలా ఇబ్బంది పడాల్సి వచ్చిందని తండావాసులు వాపోయారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



డిచ్‌పల్లి: మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్, మంత్రులు గంగుల కమలాకర్, హరీష్‌రావు, ఆర్టీసీ చైర్మన్ గోవర్ధన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల కమీషన్‌ను రూ.70 నుంచి రూ.140 లకు పెంచిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నాయకులు రేగుంట రాజారాం, ఒడ్డెం నర్సయ్య, దాసరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ జనరల్ సెక్రెటరీతో సంజయ్ భేటీ



ఖలీల్‌వాడి: ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్‌తో మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ బుధవారం ఢిల్లీలో ప్రత్యేక భేటీ అయ్యారు. వేణుగోపాల్ ఇచ్చిన సలహాలు, సూచనల మేరకు పనిచేయనున్నట్టు సంజయ్ పేర్కొన్నారు.

ఇందూర్ క్యాన్సర్ ఆస్పత్రిలో అన్నదానం



ఖలీల్‌వాడి/నిజామాబాద్ సిటీ: నగరంలోని ఇందూర్ క్యాన్సర్ ఆస్పత్రి రోగులకు, వారి సహాయకులకు, రోడ్లపై నిస్సహాయ స్థితిలో ఉన్న అనాథలకు బుధవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి పలువురికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం





నగరంలో కొమురం భీం విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు.. ఘన్‌పూర్ గ్రామంలో..

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసీ నాయక్‌పోడ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సాయిలు, సాయినాథ్ మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో అన్ని వర్గాల కంటే ఆదివాసీలు ఎంతో వెనకబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. శేఖర్, సాగర్, మోహన్, రాములు, ప్రసాద్, కిషన్, శ్రీనివాస్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్ నగర్‌లో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లా ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం నాయకులు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్, ప్రధాన కార్యదర్శి దేగాం గంగా సాయన్న, కోశాధికారి పవన్ కుమార్, అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



తెయూ క్యాంపస్ ఆవరణలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

తెయూ(డిచ్‌పల్లి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెయూలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మేరీ మాటీ.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా క్యాంపస్ ఆవరణలో వేయి మొక్కలు నాటారు. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వర్సిటీ క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలల్లో సైతం మొక్కలు నాటినట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో కలిగే నష్టాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ స్వప్న, మహేందర్ రెడ్డి, సంపత్, ప్రవంతి, అధ్యాపకులు ఆంజనేయులు, అపర్ణ, నందిని, లావణ్య, త్రివేణి, నీలిమ, అతిక్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించి, ఆవులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశు సంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. సర్పంచ్ నర్సారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



కొండూర్‌లో టీకాలు వేస్తున్న డాక్టర్ బాబురావు

రిజర్వేషన్ల పేరుతో గిరిజనులకు అన్యాయం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీనిచ్చి అన్యాయం చేసిందని, వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందని పీసీసీ ప్రధాన కార్యదర్శి కాట్‌పల్లి నగేష్‌రెడ్డి విమర్శించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండలంలోని కులాస్‌పూర్ తండాలో బుధవారం రాత్రి ఆయన గిరిజనులతో కలిసి నిద్రించారు. ఈసందర్భంగా నగేష్‌రెడ్డి మాట్లాడుతూ.. గిరిజన, ఆదివాసులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు కెతావత్ యాదగిరి, గంగారెడ్డి, పోశెట్టి, చందూ, రాజేందర్, బీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,100	వెండి (కిలో)	75,200
22 క్యారెట్స్	56,132		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	80	100	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	70
జీరకాయ	40	60	దోసకాయ	10	20
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నుకాయ	80	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జైలర్(తెలుగు)- 10.10, 1.15,4.25 7.35, 10.40
స్క్రీన్-2	బేబి-2023(తెలుగు)-1.10,10.10
	సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్ (తెలుగు)-4.10,7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బ్రో(తెలుగు) -11.00, 1.55, 4.50, 7.45,10.40
స్క్రీన్-2	మెగ్-2(తెలుగు)3డీ-11.05 1.45 7.20 10.00
	బ్రో(తెలుగు)-4.25
స్క్రీన్-3	బ్రో(తెలుగు)-12.15
	రాఖీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ(హిందీ)-3.10 6.45,10.20
స్క్రీన్-4	బేబి(తెలుగు)-11.50,10.05
	ఓపెన్‌హైమర్(ఇంగ్లీష్)-3.40
	బ్రో(తెలుగు)-7.10
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	మెగ్-2(తెలుగు) - 10.00, 2.00
	సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్-6.00,9.00
లలితామహల్	ఎల్.జి.ఎమ్
విజయ్	బేబి

ఎన్డీఎస్ఎల్‌కు పూర్వ వైభవం తేవాలి

బోధన్: ఎన్డీఎస్ఎల్(నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్)ను ప్రభుత్వ పరం చేసి పూర్వవైభవం తెవాలని, మూతపడిన ఫ్యాక్టరీని తెరిపిస్తానని సీఎం సీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని షుగర్‌ఫ్యాక్టరీ వద్ద ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 5వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని తాహెర్‌బిన్, పట్టణఅధ్యక్షుడు పాషామోహినోద్దీన్, ప్రధాన కార్యదర్శివిష్ణువర్ధన్‌రెడ్డి, శివసేన పట్టణ అధ్యక్షుడు గౌతం గౌడ్, నాయకులు, కార్యకర్తలు సందర్శించి, కార్మికుల దీక్షలకు మద్దతు తెలిపారు. తాహెర్ మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ లేఆఫ్ కాలం నాటి నుంచి కార్మికులకు నెలసరి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయన్నారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటానికి అండగా నిలుస్తామని తెలిపారు.

మొక్కలను వెంటనే నాటించాలి

బాల్కొండ: హరితహారంలో భాగంగా మొక్కలను వెంటనే నాటించి, లక్ష్యాన్ని పూర్తి చే యాలని మెండోరా ఎంపీడీవో శ్రీనివాస్ అన్నా రు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి ఐదు మొక్కలను పంపిణీ చేసి, వెంటనే నాటించాలన్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. ఎంపీవో సాయిలు, ఏపీఎం పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



బాల్కొండ: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని చిట్టాపూర్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పౌష్టికాహారంలో భాగంగా ప్రతిరోజు రాగి జావాను అందించాలని సిబ్బంకి సూచించారు. ఎంఈవో రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలంలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో దుర్గా ప్రసాద్ సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి నైపుణ్యాలను పరిశీలించారు.

మీలోని ప్రతిభకు చక్కటి అవకాశం
నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో సేల్స్ ప్రమోటర్లుగా పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను.
• అర్హతలు : కనీసం 10వ తరగతి పాసై ఉండవలెను.
• వయస్సు : 19 నుండి 30 సం॥లోపు వారై ఉండాలి.
• జీతభత్యాలు : రూ.15000/- జీతం+ఇన్‌సెంటివ్స్
తప్పనిసరిగా ఆండ్రాయిడ్ ఫోన్ కలిగి ఉండవలెను.
మార్కెటింగ్ రంగంపై ఆసక్తి ఉన్నవారు బయోడేటా, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, సర్టిఫికెట్లు & ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించండి.
ఇంటర్వ్యూ తేది: 12-08-2023
శనివారం ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు
ఇంటర్వ్యూ జరుగు ప్రదేశము :
సాక్షి టౌన్ ఆఫీస్ రైల్వే స్టేషన్ దగ్గర
Kavitha Complex - Nizamabad
సెల్: 70955 23222, 79979 58181
SAKSHI MEDIA GROUP
www.sakshi.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899